# అసలు రహస్యం

రాజమూర్తిని నేను చిన్నప్పట్నుంచీ ఎరుగుదును. అతను మితభాషి. ఒకే వీధిలో వుంటున్నా ఎప్పుడోగాని మేం కల్సుకోం.

సాయంత్రం 5 గం. లకు ఆఫీసు నుండి వచ్చినవాడు మళ్ళీ ఉదయం 10 వరకూ ఇంటిపట్టునే ఉంటాడు. అతని కేరకమైన దురభ్యాసాలూ లేవు అటువంటిది మా ఆవిడ చెబితే నమ్మలేదు గాని రెండ్రోజులనుంచి చూస్తుంటే నాకే ఆశ్చర్యంగావుంది.

"ఏం కూరలో వాటికోసం మార్కెట్టుకు పోవడమెందుకో యింటికొచ్చే అమ్మేవారి దగ్గరకొంటే పోలా ?" అనే రాజమూర్తి యిప్పుడు పొద్దున్నే కూరలకు బయల్దేరి 9 గం.లకు తిరిగొస్తున్నాడు. సాయంత్రం ఆఫీసునుండి వచ్చి షికారెళ్ళినవాడు రాత్రి 9 గం.ల వరకూ యింటిముఖం పట్టటంలేదు-

ఈ మార్పు విషయమై అతన్నే అడగాలని ఓరోజు గుమ్మంలో నిల్చుని అతన్ని కలసి అసలు విషయాన్ని కదిలేశాను.

"ఈ మధ్యేమిటీ టైం టేబిలు మారిపోయిందీ" అని- రాజమూర్తి అర్థంకానట్లు చూశాడు. 'అదే—ఈ షెడ్యూలు అదీ నీకు మునుపులేవుగా' అన్నాను 'అదా' అంటూ నవ్వి వూరుకున్నాడు. అతని తత్వమే అంత ఒకంతట బైటపడదు 'మీ శ్రీమతితో తగువుగాని వేసుకున్నావేంటి' అన్నాను మళ్ళీ-

'లేదు' అన్నాడు ముక్తసరిగా.

'మరి? కాల్చుకుతినే చుట్టాలొచ్చారా'

'మా యింటికెవ్వర్రాలేదు. పక్కింటికొచ్చారు' అన్నాడు తాపీగా

'ఆడా? మగా?' 40

'అందమైన ఆడపిల్లో' అన్నాడు నవ్వుతూ'

'మరేం? మీ ఆవిడ కనుమానమా?' అన్నాను చనువుగా.

'అబ్బే. అలాంటిదేం కాదు.'

"మరి?"

"వాళ్ళు రహస్యంగా మాట్లాడుకుంటేనే చెవుల్లో మైకుపెట్టి అరచినట్టుంటుంది- ఈ వారంరోజుల్లోనూ వాళ్ళు రహసాలెప్పుడూ మాట్లాడుకోలేదు''

అసలు కారణాన్ని వివరించాడు రాజమూర్తి. నాకు నవ్వాగలేదు.

—ఆదూరి వెంకట సీతారామమూర్తి.

## నేనం

పవనాన్నైన తాకుతాను
ప్రళయాన్నైన రేగుతాను
ప్రేమ మాధురినై చేరతాను.
పరాశక్తినై ఛందాడతాను.
విముక్తికై పెనుగులాడతాను.

—సత్యవతీ దేవి